

2 లో

**నూతన హెూటల్ ను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే కేపీ కొండారెడ్డి**


RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
సెప్టెంబర్ : 27 శుక్రవారం సంపుటి : 28 సంచిక : 231


# మాటల ప్రభుత్వం కాదు... చేతల ప్రభుత్వం

**- ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి**

అగ్ని న్యూస్,మార్కాపురం (సెప్టెంబర్ 26): కూటమి ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం అని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి తెలిపారు. గురువారం పట్టణంలోని 31 వ వార్డులోని రాజ్యలక్ష్మి కాలనీ లో నిర్వహించిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే కందుల కు మహిళలు రోడ్డు ప్రక్కన నిలబడి పూల వర్షంతో స్వాగతం పలికారు.ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ ఈ ప్రాంతం ఒకప్పుడు చాలా వెనుకబడి ఉండేదని,కానీ గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఈ ప్రాంతాన్ని కొంతమేర అభివృద్ధి చేయగలిగాం అన్నారు. వచ్చే ఐదు సంవత్సరాలలో ఈ ప్రాంతంలో సిమెంట్ రోడ్లు, మురుగు కాలువలు పూర్తిగా అభివృద్ధి చేస్తామని,



2 లో

# దామచర్ల సత్యకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కందుల

అగ్ని న్యూస్, మార్కాపురం (సెప్టెంబర్ 26): ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మారిటైమ్ బోర్డు కార్పోరేషన్ చైర్మన్ గా నియమితులైన తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్యను మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర స్థాయిలో కార్పోరేషన్ చైర్మన్ గా మంచి గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు.



# జగన్ గేమ్ ప్లాన్ వర్కవుట్ అవుతుందా....?

**- లడ్డూ వివాదం ఎటు దారితీస్తుందో**



(అగ్ని ప్రతినిధి, అమరావతి) : తిరుమల శ్రీవారి లడ్డూ వ్యవహారం ఇప్పుడు పెద్ద దుమారం రేపుతోంది. లడ్డూ ప్రసాదంలో వినియోగించే నెయ్యిలో కల్తీ జరిగిందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా ఆరోపించారు. దీనిపై విచారణ కోసం సిట్ బృందాన్ని నియమించారు. అయితే అదంతా అబద్ధమని... తమపై అకారణంగా నిందలు వేస్తున్నారని వైసీపీ నేతలు ఆరోపిస్తున్నారు. తిరుమలలో ఎలాంటి కల్తీ జరగలేదని... కావాలంటే ప్రమాణం చేస్తానని మాజీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి ప్రకటించగా... మరో మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి నేరుగా తిరుమల చేరుకుని ప్రమాణం చేసేశారు కూడా.అయితే ఈ వ్యవహారంలో తమ తప్పేమి లేదని చెబుతున్న వైసీపీ అధినేత వైఎస్ జగన్... ఈ పాపంలో మీది కూడా భాగం ఉంది అని బీజేపీ నేతలకు కూడా ఆపాదించే ప్రయత్నం చేస్తున్నారు.వాస్తవానికి తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి ఏర్పాటులో దాదాపు అన్ని ప్రాంతాల వారికి అవకాశం కల్పిస్తారు. ఏపీకి చెందిన ప్రజాప్రతినిధులతో పాటు తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర లకు చెందిన ప్రముఖులకు అవకాశం కల్పించడం తొలి నుంచి వస్తున్న ఆనవాయితీ.ప్రభుత్వాలతో సంబంధం లేకుండా ఆయా రాష్ట్రాల్లోని ప్రముఖులను బోర్డు సభ్యులుగా నియమిస్తారు. అందులో భాగంగానే 2014 నుంచి 2019 వరకు టీడీపీ హయాంలో బోర్డు సభ్యులుగా కొనసాగిన సుధా మూర్తి, శేఖర్ రెడ్డిలకు మరోసారి జగన్ కూడా బోర్డు సభ్యత్వం ఇచ్చారు. ఇక ఐదేళ్ల పాటు బీజేపీతో అంతర్గత పొత్తులో భాగంగా మహారాష్ట్రకు చెందిన నేతలకు కూడా పాలకమండలి సభ్యత్వం కల్పించారు వైఎస్ జగన్.దీనినే ఇప్పుడు జగన్ బ్రహ్మాస్త్రంగా వినియోగించే ప్రయత్నం చేస్తున్నారు. నెయ్యి టెండర్ల విషయంలో ఛైర్మన్ తీసుకున్న నిర్ణయానికి

2 లో

# పులి దాడి లో ఎద్దు మృతి




**- వణికిపోతున్న అటవీ ప్రాంత ప్రజలు**

అగ్ని న్యూస్, కంభం ( సెప్టెంబర్ 26) : అర్ధవీడు మండలం అచ్చంపేట గ్రామ సమీపంలో మేతకు వెళ్ళిన ఎద్దు పై పెద్ద పులిదాడి చేసి చంపింది. బుధవారం ఈ ఘటన జరుగగా, గురువారం అటవీశాఖ అధికారులు గుర్తించారు. ఎద్దు కు శవ పంచనామా అనంతరం అధికారులు మాట్లాడుతూ రైతు కు నష్టపరిహారం వచ్చేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామాల్లో కి

RK అగ్ని న్యూస్ The Power Of Truth

27 శుక్రవారం , సెప్టెంబర్ 2024

## నూతన హోటల్ ను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే కేపీ కొండారెడ్డి

మొదటి పేజీ తరువాయి

అగ్ని న్యూస్,మార్కాపురం(సెప్టెంబర్ 26) : పట్టణంలోని నయారా పెట్రోల్ బంక్ పక్కన ఏర్పాటు చేసిన నూతన టిఫిన్ హోటల్?ను సీనియర్ నాయకులు మార్కాపురం మాజీ ఎమ్మెల్యే కేపీ కొండారెడ్డి గురువారం ప్రారంభించారు. అనంతరం యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపి, ప్రజల మన్నలను పొంది లాభసాటిగా వ్యాపారం కొనసాగాలని ఆకాంక్షించారు. వారి వెంట మునిసిపల్ వైస్ చైర్మన్ షేక్ ఇస్మాయిల్, కౌన్సిలర్ హర్షిత బాబి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గోలమారి శ్రీనివాసరెడ్డి, తర్లుపాడు సర్పంచ్ తదితరులు ఉన్నారు.

## మాటల ప్రభుత్వం కాదు... చేతల ప్రభుత్వం

మొదటి పేజీ తరువాయి

ఇంటింటికి పైపులైన్ ద్వారా త్రాగునీరు అందిస్తామని అన్నారు. గత పాలకులు ఈ ప్రాంత అభివృద్ధిని గాలికి వదిలేశారని అన్నారు. ఇది మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వం అని ఎన్నికల ముందు వాగ్దానం చేసినట్లు మెగా డీఎస్సీ తో దాదాపు 16 వేల ఉద్యోగాలు ఇవ్వబోతున్నామన్నారు. గత ప్రభుత్వ హయాంలో ప్రజలకు పీడకలలా మారిన ల్యాండ్ టైటిల్ యాక్ట్ ను రద్దు చేశామని, ఇచ్చిన మాట కు కట్టుబడి అన్నా క్యాంటీన్ పునరుద్ధరించామని గుర్తు చేశారు. ఇటీవల విజయవాడలో సంభవించిన వరదలను సి యంనారా చంద్రబాబు నాయుడు, మంత్రులు, శాసనసభ్యులు రేయింపగళ్ళు కష్టపడి తిరిగి విజయవాడ నగరాన్ని ఒక గాడిలో పెట్టగలిగామని అన్నారు. ఈ సందర్భంగా వేదికపై స్వర్ణాంధ్ర 2047 క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు మౌలాలి, జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సత్యనారాయణ, కౌన్సిలర్ నాలి కొండయ్య యాదవ్, మున్సిపల్ కమిషనర్ నారాయణ, మొద్దు వెంకటరెడ్డి, మౌలాలి, కనిగిరి బాల వెంకట రమణ, ఖాన్, మస్తాన్,మహిళలు, తెలుగుదేశం నాయకులు,వార్డు తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

## జగన్ గేమ్ ప్లాన్ వర్కవుట్ అవుతుందా....?

మొదటి పేజీ తరువాయి

బోర్డు సభ్యుల ఆమోదం తప్పని సరి అని... పైగా ఏ నిర్ణయం అయినా సరే... పాలకమండలి సమావేశంలో చర్చించిన తర్వాతే తీసుకున్నట్లు జగన్ కొత్త భాష్యం చెబుతున్నారు. కాబట్టి.. ఈ వ్యవహారంలో తప్పు జరిగి ఉంటే... అందులో బీజేపీ నేతలకు కూడా భాగస్వామ్యం ఉంటుందనే మాటను నర్మగర్భంగా ప్రస్తావిస్తున్నారు జగన్. కల్తీ నెయ్యి వ్యవహారంలో తొందరపడి నోరు జారితే... మీకు కూడా ఇబ్బందులు తప్పవనే మాటను సూత్రప్రాయంగా హెచ్చరించారు. బోర్డులో బీజేపీ నేతలు కూడా సభ్యులుగా ఉన్నారనే విషయాన్ని ప్రస్తావిస్తూ ప్రధాని నరేంద్రమోదీ కి లేఖ రాశారు. లేఖ రాసిన తర్వాత నుంచి బీజేపీ నేతలు సైలెంట్ అయ్యారనేది వాస్తవం. చంద్రబాబు ఆరోపణలు చేసిన వెంటనే... ఏపీలో బీజేపీ నేతలు ఘాటుగా స్పందించారు. దీనిపై జాతీయ స్థాయి బీజేపీ నేతలు కూడా విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. అయితే ప్రధాని మోదీకి జగన్ లేఖ రాసిన తర్వాత నుంచి... కమలం పార్టీ నేతలు సైలెంట్ అయ్యారు. దీనిపై ప్రస్తుతం టీడీపీ, వైసీపీ నేతల మధ్య మాటల యుద్ధం జరుగుతున్నప్పటికీ...గోడ మీద పిల్లి మాదిరిగా... సైలెంట్గా ఈ వ్యవహారాన్ని పరిశీలిస్తున్నారు తప్ప... ఎలాంటి వ్యాఖ్యలు చేయటం లేదు. దీంతో జగన్ ప్లాన్వర్కవుట్ అయ్యిందనే మాట పొలిటికల్ సర్కిల్లో జోరుగా వినిపిస్తోంది.

## పులి దాడి లో ఎద్దు మృతి

మొదటి పేజీ తరువాయి

పులి రాకుండా చర్యలు తీసుకుంటుని అటవీ శాఖ అధికారులు తెలిపారు. కాగా పెద్ద పులి ఎద్దును చంపిన సంఘటన తో అటవీ ప్రాంత ప్రజలు వణికిపోతున్నారు

## మాగుంట పార్వతమ్మ కు నివాళి అర్పించిన మాజీ ఎయంసీ చైర్మన్ డీవీ



అగ్ని న్యూస్,మార్కాపురం(సెప్టెంబర్ 26): నెల్లూరు లోని మాగుంట స్వగృహం లో మాజీ ఎంపీ మాగుంట పార్వతమ్మ భౌతిక కాయాన్ని మార్కాపురం మాజీ ఎయంసీ చైర్మన్ డీవీ కృష్ణారెడ్డి సందర్శించి నివాళి అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈయన వెంట పొదిలి మాజీ ఎయంసీ చైర్మన్ రమణారెడ్డి తదితరులు ఉన్నారు.

## పోలీసు అధికారులను కలిసిన ఆటో నగర్ యూనియన్ నాయకులు




### - సమస్యలు పరిష్కరించాలని వినతి



అగ్ని న్యూస్,మార్కాపురం (సెప్టెంబర్ 26): మండలం లోని దరిమడుగు సమీపంలో గల ఆటోనగర్ యూనియన్ నాయకులు గురువారం పోలీసు అధికారులను మర్యాదపూర్వకంగా కలిశారు. డియస్పీ నాగరాజు ను,సీఐ సుబ్బారావు ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఆటో నగర్ యూనియన్ ప్రెసిడెంట్ ఎం ఆర్కే బాష, వైస్ ప్రెసిడెంట్ వలి, ట్రెజరర్ బద్రి, సభ్యులు మస్తాన్ వలి లు డి.ఎస్.పి, సర్కిల్ ఇన్స్పెక్టర్ ని కలిసి ఆటో నగర్ లో గల సమస్యలను వివరించారు. ఇటీవల కాలంలో ఆటోనగర్ నందు దొంగతనాలు ఎక్కువగా జరుగుతున్న నేపథ్యంలో డిపార్ట్మెంట్ వారు పెట్రోలింగ్ నిర్వహించాలని డీఎస్పీని కోరినట్లు యూనియన్ నాయకులు తెలిపారు.అనంతరం డిఎస్పిని, సీఐ ని శాలువాతో సత్కరించారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి కేవలం 499/- మాత్రమే only soft copy

# అనారోగ్యంతో బాధపడుతున్న కిషోర్ కు చైతన్య జ్యోతి ఫ్రెండ్ సర్కిల్ చేయూత



అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (సెప్టెంబర్ 26): పట్టణంలో మార్కాపురం రోడ్డు నందు గల మండల పరిషత్ ఆఫీస్ ఎదురుగా చిరు వ్యాపారం చేసుకుంటున్న సూరె కిషోర్ అనే వ్యక్తికి రెండు కాళ్లకు ఇన్ఫెక్షన్ వచ్చి, రెండు కాళ్లు పుండ్లు అయ్యాయి. ఈ రెండు కాళ్ళను ఆపరేషన్ కొరకు డాక్టర్ ను సంప్రదించగా రు. 1,50,000 ఖర్చు అవుతుందని తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న చైతన్య జ్యోతి ఫ్రెండ్స్ సర్కిల్ సభ్యులు తమ వంతు సహాయంగా 6000 రూపాయలు ఆర్థిక సాయం చేశారు.ఈ విషయం తెలుసుకున్న వెంటనే స్పందించిన చైతన్య జ్యోతి ఫ్రెండ్స్ సర్కిల్ సభ్యులు విశా కోటేశ్వర్లు రు. 1,000, గంధిశిల కృష్ణ రు. 2000, పబ్బిశెట్టి రవి రు. 500, ఫోన్ పే ద్వారా బాధితునికి విడివిడిగా అందజేశారు. తదుపరి ఫ్రెండ్స్ సర్కిల్ తరపున సభ్యులు తమ వంతు సహాయంగా రు. 5,000 , అన్నంరాజు మురళీ కృష్ణ రు. 1,000 కలిపి ఆర్థిక సహాయం చేశారు . ఈ సందర్భంగా చైతన్య జ్యోతి ఫ్రెండ్స్ సర్కిల్ సభ్యులు మాట్లాడుతూ ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతలు మిన్న అనే సూక్తి మేరకు ఆపదలో ఉన్న సూరె కిషోర్ కు తమ వంతు ఆర్థిక సహాయాన్ని అందించ వలసిందిగా స్థానిక, స్థానికేతరులను, స్వచ్ఛంద సంస్థలను కోరారు.

## ప్రతీ విద్యార్థి మొక్కలు నాటి పచ్చదనానికి పాటు పడాలి



అగ్ని న్యూస్,పెద్ద దోర్నాల(సెప్టెంబర్ 26): ప్రతీ విద్యార్థి మొక్కలు నాటి పచ్చదనానికి పాటు పడాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. సావిత్రి తెలిపారు. గురువారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రధానమంత్రి పిలుపు మేరకు ప్రతి ప్రభుత్వ కళాశాలలో జాతీయ సేవా పథకము ద్వారా స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాన్ని నవంబర్ 2 వ తేదీ వరకు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రతి విద్యార్థి మొక్కలు నాటడం, పచ్చదనం పరిశుభ్రతకు సేవ చేయాలని పిలుపు నిచ్చారు. ఈ మేరకు కళాశాల ఆవరణంలో విద్యార్థినీ, విద్యార్థులు, అధ్యాపకులు మొక్కలు నాటి పరిసరాలను పరిశుభ్రం చేయించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ కె.విజయబాబు, ఎన్. జయసింహ, ఎస్కే. అక్రమ్, జి రమేష్, అతిది అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారు.

# ఉత్సాహంగా నియోజక వర్గ స్థాయి క్రీడోత్సవాలు



అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (సెప్టెంబర్ 26): మహాత్మా జ్యోతీ రావు పూలే బాలుర రెసిడెన్షియల్ పాఠశాలలో యర్రగొండపాలెం నియోజకవర్గ స్థాయి క్రీడలను ఎంఈఓ పి.ఆంజనేయులు, ప్రిన్సిపాల్ శ్రీనివాస్ లు గురువారం ప్రారంభించారు. నియోజకవర్గానికి చెందిన 5 మండలాల నుండి సుమారు 500 మంది విద్యార్థులు క్రీడలలో పాల్గొన్నారు. ముఖ్య అతిథి ఎంఈఓ ఆంజనేయులు మాట్లాడుతూ క్రీడలు, ఉత్సాహం, వినోదం కలిగించడంతో పాటు మానసికాభివృద్ధి, శారీరక దృఢత్వం పెంపొందించటానికి దోహదపడతాయన్నారు. విద్యార్థులలో స్నేహతత్వం, నాయకత్వ పటిమ,మానవతా విలువలు, క్రమశిక్షణ పెంపుదలకు ఉపకరిస్తాయని, ప్రతీ పాఠశాలలలో కూడా పాఠాలే కాకుండా ఆటలుకూడా దినచర్యలో భాగం అయ్యేలా ఉపాధ్యాయులు పాటు పడాలన్నారు. స్నేహ పూర్వకంగా ఆటలు ఆడాలని, క్రమశిక్షణతో పాల్గొని విజేతలుగా నిలవాలని , జిల్లా రాష్ట్ర స్థాయి లకు ఎన్నిక కావాలని శుభాకాంక్షలు తెలిపారు. కబడ్డీ, ఖోఖో, వాలీ బాల్, షటిల్ బాల్ పోటీలు జరుగుతాయని తెలిపారు. ఈ క్రీడల్లో ఎంపిక అయిన విద్యార్థులు శుక్రవారంనుండీ ఒంగోలు లో జరిగే పోటీలకు అర్హులవుతారని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు మాట్లాడుతూ మండలానికి దూరంగా వున్నప్పటికీ నియోజకవర్గంలోని అన్ని మండలాల వారు ఎక్కువ గా పాల్గొనటం అభినందనీయమన్నారు.విద్యార్థులకు, క్రీడలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశామని విద్యార్థులు అన్ని రకాల ఆటల లో భాగస్వాములై విజేతలుగా నిలవాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో పి డి లు దామోదర్ రెడ్డి, శ్రీనివాస్ హ్యానే నాయక్, రామ మోహన్ రెడ్డి, రామా నాయక్, మత్తయి పాల్గొన్నారు.




# సిడబ్ల్యూఎస్ సంస్థ ఆద్వర్యంలో పౌష్టికాహార మాసోత్సవాలు

అగ్ని న్యూస్,పెద్ద దోర్నాల(సెప్టెంబర్ 26): గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం తీసుకోవడం వల్ల తల్లి, బిడ్డ ఇద్దరికీ మంచిదని సిడిపిఓ పద్మావతి తెలిపారు.సెంటర్ ఫర్ వరల్డ్ సోలిడారిటీ (సీడబ్ల్యూఎస్) సంస్థ ఆధ్వర్యంలో పౌష్టికాహార మాసోత్సవాలు గురువారం దోర్నాల మండలంలోని నల్లగుంట్ల పంచాయితీ నల్లగుంట్ల బోడు అంగన్వాడీ కేంద్రం నందు నిరవ్హించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీడీపీఓ యం పద్మావతి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నపిల్లలు పాల్గొనగా సీడీపీఓ యం పద్మావతి మాట్లాడుతూ గిరిజన మహిళల్లో పోషకాహార లోపం కనిపిస్తుందని కావున గర్భిణీగా ఉన్నప్పటి నుంచే పోషక విలువలు ఉన్నటువంటి ఆహారం తీసుకోవాలని తినే ఆహారంలో ఆకుకూరలు కూరగాయలు తీగబారు కూరగాయలు క్యారెట్ బీట్రూట్ దుంపలు ముఖ్యంగా అత్యధికమైన పోషకాలు ఉన్నటువంటి మునగ ఆకు మునక్కాయ మంచి ఆరోగ్యాన్ని కలగజేస్తుందని తెలిపారు. కావున తక్కువ ఖర్చుతో అధిక పోషకాలు ఉన్నటువంటి ఆహారాన్ని తీసుకోవాలని ప్రతీ ఇంటిదగ్గర పెరటి తోటలు పెంచుకోవాలని పెరటి తోటల్లో మునగ బొప్పాయి పెంచుకోవాలని సూచించారు. చిరు ధాన్యాలలో అధిక పోషకాలు ఉంటాయని కావున మంచి ఆరోగ్యం లభిస్తుందన్నారు. అటువంటి రాగి సంగటి, రాగి జావ ఆరోగ్యాన్ని మెరుగు పరుస్తుందని అదే విధంగా అంగన్వాడీ కేంద్రాల్లో ముఖ్యంగా మన చెంచు గిరిజనులకు బాల సంజీవిని కిట్స్ ప్లస్ అందజేస్తుందని కావున వినియోగించుకోవాలని కుటుంబంలోని అందరికీ పంచకుండా గర్భిణీ స్త్రీ మాత్రమే తీసుకోవాలని తద్వారా మంచి పౌష్టిక ఆహారం లభిస్తుందని తల్లి బిడ్డ క్షేమంగా ఆరోగ్యంగా ఉంటారని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సి డబ్ల్యూఎస్ సంస్థ ఆధ్వర్యం లో గిరిజన గర్భిణీ మహిళలకు శ్రీమంతం చేసి ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సి డబ్ల్యూఎస్ సంస్థ కమ్యూనిటీ మొబిలైజర్ కె బాలరాజు, పుష్పలత, అంగన్వాడి వర్కర్స్ వై సుబ్బమ్మ పాల్గొన్నారు.

RK అగ్ని న్యూస్ The Power Of Truth



# బీసీ భవన్ లో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి



అగ్ని న్యూస్,మార్కాపురం (సెప్టెంబర్ 26): బీసీ భవన్ లో భూస్వామ్య వ్యవస్థకు జమీందారీ ఆలోచనా విధానానికి వ్యతిరేకంగా తెలంగాణలో 2000 మందితో కలిసి ఉద్యమాన్ని నడిపిన బీసీ మహిళ చాకలి ఐలమ్మ జయంతి ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీసీ సంఘ అధ్యక్షులు గోసు సుబ్బారావు, యాదవ, రజక సంఘం నాయకులు పియల్పీ యాదవ్, రాచకొండ శ్రీనివాసులు, చందలూరు శ్రీనివాసులు, పలువురు బీసీ భవన్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# మాగుంట పార్వతమ్మ కు నివాళి అర్పించిన మంత్రి గొట్టిపాటి



అగ్ని న్యూస్,నెల్లూరు: నెల్లూరు లోని మాగుంట స్వగృహం లో కీ.శే. మాగుంట పార్వతమ్మ భౌతిక కాయానికి రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ఘన నివాళి అర్పించారు. మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి , సంతనూతలపాడు శాసనసభ్యులు బి. న్. విజయ్ కుమార్ , దర్శి ఇంచార్జి డా.గొట్టిపాటి లక్ష్మి , డా. కడియాల లలిత్ సాగర్ , మార్కాపురం శాసనసభ్యులు సోదరులు కందుల రామిరెడ్డి లతో కలిసి మంత్రి గొట్టిపాటి రవికుమార్ పార్వతమ్మ మృత దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఆయన తనయుడు రాఘవరెడ్డి లను పరామర్శించారు.

# హెచ్ ఎం ముత్తోజు సుధాకర్ కు ఘన సత్కారం



అగ్ని న్యూస్, మార్కాపురం (సెప్టెంబర్ 26): ప్రకాశం జిల్లా ఉత్తమ ప్రధానోపాధ్యాయ అవార్డు గ్రహీత, తర్లుపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, బీసీ ఉద్యోగుల సంఘ అధ్యక్షుడు ముత్తోజు సుధాకర్ అభినందన సభ గురువారం సాయంత్రం మార్కాపురం బీసీ భవన్ లో బీసీ ఉద్యోగుల సంఘం గౌరవ అధ్యక్షులు పాలెం చెంచయ్య అధ్యక్షతన జరిగింది. మార్కాపురం డివిజన్ కేంద్రంలో 2011లో ఏప్రిల్ 11వ తేదీ జ్యోతిబా పూలే జయంతి సందర్భంగా ప్రారంభించ బడినటువంటి బీసీ భవన్ కమిటీ బీసీల ఉన్నతి కోసం సేవలందిస్తూ ఉందని బీసీల్లో ఎవరైనా ఉన్నతమైనటువంటి స్థానానికి చేరిన సందర్భం వచ్చినప్పుడు బీసీ భవన్ ఈ విధంగావారిని గుర్తించి గౌరవిస్తుందని చెంచయ్య తెలిపారు. బీసీ భవన్ కమిటీ అధ్యక్షులు గోసు సుబ్బారావు యాదవ్ మాట్లాడుతూ సుధాకర్ సంఘ ఆవిర్భావం నుండి బీసీల అభివృద్ధి కోసం తన వంతు సలహాలు సంప్రదింపులు జరుపుతున్నారని బీసీలకు గుది బండగా మారిన క్రిమిలేయర్ సర్టిఫికెట్ జారీ విషయంలో బీసీలు ఎదుర్కొంటున్నటువంటి తీవ్రమైన అసౌకర్యాన్ని గుర్తించి సంబంధిత రెవిన్యూ అధికారులకు సంపన్న శ్రేణి ధ్రువీకరణ పత్రం ఇచ్చే విషయంలో అవగాహన కల్పిస్తూ సంపన్న శ్రేణి కిందికి రాని బీసీల అందరికీ కూడా అండగా నిలిచారని కొనియాడారు. ఒక ఉపాధ్యాయునిగా ఎన్ సి సి అధికారిగా ప్రధానోపాధ్యాయులు గా తన తోటి ఉద్యోగులతో పాటు అనేకమంది విద్యార్థిని విద్యార్థులకు పోటీ పరీక్షల్లో తర్ఫీదు ఇస్తూ సుమారు 70 మంది ప్రభుత్వ ఉద్యోగాలు పొందడంలో ప్రత్యేకంగా కోచింగ్ సెంటర్ ను ఏర్పాటు చేసి అండగా నిలిచినటువంటి సుధాకర్ కడు అభినందనీయుడని బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పి ఎల్ పి యాదవ్ గుర్తు చేశారు.అనేకమంది పోలీస్ ఉద్యోగాలు సాధించడంలో గాని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఉద్యోగాలు సాధించడంలో గాని సుధాకర్ తన మిత్ర బృందంతో కలిసి ఎం ఐ సి ఈ మైస్ అనే ఒక సంస్థ ద్వారా కోచింగ్ సెంటర్ ను ఏర్పాటు చేసి మార్గదర్శకం చేశారని భవిష్యత్తులో కూడా సుధాకర్ ఇంకా అన్ని వర్గాల ప్రజల యొక్క ఆదరాభిమానాలు చూరగొంటూ ఉన్నత స్థానానికి చేరుకోవాలని పలువురు బీసీలు ఆకాంక్షించారు.బీసీ భవన్ చేసినటువంటి అనేక మైనటువంటి సేవా కార్యక్రమాల్లో ముఖ్యంగా బీసీ బాలికలకు హై స్కూల్ లెవెల్ లో వసతి గృహం లేకపోవడంతో 2022 నుంచి డివిజనల్ రెవిన్యూ అధికారుల ద్వారా బీసీ బాలికలకు ఎస్సీ బాలికల వసతి గృహంలో జాయిన్ చేయడం తద్వారా సుమారు 100 మందికి పైగా బాలికలు ఇప్పటివరకు ప్రభుత్వ ఎస్సీ హాస్టల్లో ఉండి చదువుకుంటున్నటువంటి విషయం అత్యంత ముఖ్యమైనది.ఓబీసీ సర్టిఫికెట్ జారీ చేయడానికి సంపూర్ణశ్రేణి కాదు అని రెవెన్యూ అధికారులు సర్టిఫికెట్ ఇవ్వగా ఇబ్బంది పడుతున్నటువంటి బీసీ మిత్రులందరికీ కూడా బీసీ భవన్ కమిటీ అండగా ఉంటుందని ఏ రెవెన్యూ అధికారైన సరే మీరు సంపూర్ణశ్రేణి కిందికి వస్తారంటూ క్రిమిలేయర్ సర్టిఫికెట్ ఇస్తామని నాన్‌క్రిమిలేయర్ సర్టిఫికెట్ ఇచ్చేదానికి కుదరదని ఎనిమిది లక్షల కంటే ఎక్కువ ఆదాయం పొందుతున్నారని అవగాహన లేకుండా చెబుతూ సర్టిఫికెట్ జారీ చేయడంలో ఇబ్బందులు పాలు చేస్తున్నటువంటి సంఘటనలు బీసీ భవన్ దృష్టికి వచ్చాయని వాటిని మేము పరిష్కరించామని ఇంకా భవిష్యత్తులో ఎవరికైనా ఇబ్బందులు ఉంటే బీసీ భవన్ అధ్యక్షులు గోసు సుబ్బారావు యాదవ్ ను ప్రధాన కార్యదర్శి ఆర్ పురుషోత్తం ను కోశాధికారి డిపి వెంకటేశ్వర్లు ను సంప్రదించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు రంగస్వామి గౌడ్ తెలిపారు.సుధాకర్ కు జరిగిన ఈ ఘన సన్మానంలో పాలెం చెంచయ్య, రజక సంఘం నాయకులు రాచకొండ శ్రీనివాసులు, గౌడ సంఘం అధ్యక్షులు గజ్జ రమణ గౌడ్, నాగార్జున గౌడ్, నాయి బ్రాహ్మణ ఉద్యోగ సంఘ నాయకులు వంకేశ్వరం శ్రీనివాసులు, బీసీ ఉద్యోగుల సంఘం నాయకులు తాళ్ల అల్లూరి కుమార్, మెట్ల చెంచయ్య యాదవ్, బీసీ భవన్ కమిటీ సహాయ కార్యదర్శి జింక నరసింహారావు, గౌడ సంఘ ఉపాధ్యక్షులు గజ్జ రంగారావు గౌడ్, ముదిరాజ్ సంఘం నాయకులు ఆర్ రాంబాబు, కాటమరాజు దేవస్థాన కమిటీ బాధ్యులు బుర్రి చిన్న వెంకటేశ్వర్లు యాదవ్, బీసీ ఉపాధ్యాయ సంఘం నాయకులు గంగుల రామచంద్రుడు,రజక నాయకులు చందలూరు శ్రీనివాసులు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# డిక్లరేషన్ సాంప్రదాయాన్ని జగన్ పాటిస్తే మంచిది

## - రెడ్ బుక్ పని ప్రారంభమైంది... తప్పుచేసిన వారిని వదలం

## విలేకరుల సమావేశంలో విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్



(అగ్ని ప్రతినిధి,శ్రీకాకుళం) మాజీ ముఖ్యమంత్రి జగన్ దేవుడి జోలికి వెళ్తే ఏమైందో గత ఎన్నికల్లో మీరంతా చూశారు. మనం ఏ మతానికి చెందిన వారమైన అన్ని మతాలను గౌరవించాలి. మేం చర్చి, మసీదులకు వెళ్లినపుడు వారి మత విశ్వాసాలకు అనుగుణంగా నడుచుకుంటాం. తిరుమల వెళ్తానంటున్న జగన్ డిక్లరేషన్ ఇచ్చే సాంప్రదాయాన్ని పాటిస్తే బాగుంటుందని రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. శ్రీకాకుళంలో స్కూలు పరిశీలన అనంతరం లోకేష్ విలేకరులతో మాట్లాడుతూ... తిరుమల లడ్డూ నాణ్యత లోపంతో పాటు అనేక సమస్యలను భక్తులు యువ గళం పాదయాత్రలో నా దృష్టికి తెచ్చారని వెల్లడించారు. అధికారంలోకి వచ్చాక టిటిడి ని ప్రక్షాళన చేయాలని ఈఓ కు చెప్పామన్నారు. నెయ్యి సరఫరా చేసే కంపెనీ టర్నోవర్ 250 కోట్లు ఉండాలన్న నిబంధనను వైవి సుబ్బారెడ్డి రూ. 150 కోట్లకు తగ్గిస్తూ ఎందుకు సవరించారు? తిరుమలలో జరిగిన అవకతవకలపై నిగ్గు తేల్చేందుకు కమిటీ వేశాం. ఆ కమిటీ విచారణలో వాస్తవాలు బయటకు వస్తాయి. ఇప్పుడు తిరుమల లడ్డూ క్వాలిటీ బాగుందని వైసిపి ప్రజాప్రతినిధులు కూడా చెబుతున్నారు.

### జగన్ మాదిరి మేం పారిపోయే వ్యక్తులం కాదు

సూపర్ సిక్స్ పథకాల అమలుపై విలేకరుల ప్రశ్నలకు లోకేష్ సమాధానమిస్తూ జగన్ లా మేం పారిపోయే వ్యక్తులం, కాదు. ఇప్పటికే పెన్షన్లు, మెగా డిఎస్సీ హామీలను అమలు చేశాం. దీపావళి నుంచి ఉచిత గ్యాస్ సిలెండర్లు ఇస్తామని ముఖ్యమంత్రి ఇప్పటికే ప్రకటించారు. పథకాల అమలుపై మాకు చిత్తశుద్ధి ఉంది. ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటాం. జగన్ లా పరదాలు కట్టుకుని మేం తిరగడంలేదు. తప్పు చేయకపోతే వారు ఎందుకు భయపడ్డారు? ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రజలమధ్య ప్రజా వేదిక నిర్వహిస్తున్నారు అని అన్నారు.

### రెడ్ బుక్ పని ఇప్పటికే ప్రారంభమైంది

గత ప్రభుత్వ హయాంలో యూనివర్సిటీలను రాజకీయ పునరావాస కేంద్రాలుగా మార్చారు. వారి హయాంలో ఆయా వర్సిటీల్లో జరిగిన అవకతవకలపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని మంత్రి లోకేష్ చెప్పారు. రెడ్ బుక్ పై వస్తున్న విమర్శలకు మంత్రి సమాధానమిస్తూ... ఎవరైతే చట్టాన్ని ఉల్లంఘించారో వారికి శిక్ష తప్పదని నేను చెప్పిన మాటకు కట్టుబడి ఉన్నా. ఆ ప్రకారం ఇప్పటికే రెడ్ బుక్ అమలు ప్రారంభమైంది. చట్టాన్ని అతిక్రమించి తప్పు చేసిన వారిని వదిలేది లేదు. ఇందులో భాగంగా ఐపిఎస్ లు కూడా సస్పెండ్ అయ్యారు. రైట్ ప్లేస్ లో రైట్ పర్సన్ ఉండాలన్నదే మా ప్రభుత్వ అభిమతమని లోకేష్ స్పష్టం చేశారు.

### విద్యారంగాన్ని భ్రష్టు పట్టించిన వైసిపి ప్రభుత్వం

గత అయిదేళ్లలో వైసిపి ప్రభుత్వం విద్యారంగాన్ని భ్రష్టు పట్టించింది. ఫలితంగా ప్రభుత్వ పాఠశాలల్లో 9 లక్షల మంది విద్యార్థులు తగ్గిపోయారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడమే ప్రస్తుతం మా ముందున్న లక్ష్యం. ఇందుకోసం ప్రణాళికాబద్ధంగా పనిచేస్తున్నాం. ఫీజు రీఎంబర్స్ మెంట్ బకాయిలు రూ.2500 కోట్లు, గుడ్లు, చిక్కీలకు 200 కోట్లు బకాయిలు పెట్టి వెళ్లారు. అన్నింటినీ తీర్చుకుంటూ వస్తున్నాం. జగన్ ధ్వంసం చేసిన విద్యావ్యవస్థను ఒక పద్ధతి ప్రకారం బాగు చేస్తామని స్పష్టం చేశారు.అందులో భాగంగానే తాను జిల్లాల పర్యటనకు వెళ్లినపుడు ఒకరోజు పూర్తిగా స్కూళ్ల పరిశీలనకు కేటాయిస్తున్నా అని అన్నారు.వాస్తవాలను తెలుసుకోవడానికి స్కూళ్లను తనిఖీ చేస్తున్నాను. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రమాణాల మెరుగుదలకు మౌలిక సదుపాయాల కల్పనతో పాటు తల్లిదండ్రులు, టీచర్లు, ప్రజా ప్రతినిధులు భాగస్వామ్యం వహించాలి. ఇందుకోసం పేరెంట్ టీచర్స్ సమావేశాలు నిర్వహిస్తాం. ముఖ్యమంత్రి నుంచి వార్డు మెంబరు వరకు అందరం ఈ సమావేశాలకు హాజరై పాఠశాలల మెరుగుదలకు వారి సలహాలు తీసుకుంటాం. పాతర్లపల్లి లో నిర్మాణంలో ఉన్న నాడు-నేడు స్కూలు గోడకూలి విద్యార్థి మృతిచెందిన ఘటనపై అధికారుల నుంచి నివేదిక కోరాం. నివేదిక రాగానే బాధ్యులపై చర్యలు తీసుకుంటామని లోకేష్ చెప్పారు.

# గుంటూరు డీపీఓ గా వెలుతున్న సాయికుమార్ కి ఘన సత్కారం



అగ్ని న్యూస్, మార్కాపురం (సెప్టెంబర్ 26): మార్కాపురం డియల్పీఓ గా పనిచేస్తూ, పదోన్నతి పై గుంటూరు జిల్లా పంచాయతీ అధికారి (డీపీఓ) వెళుతున్న సాయికుమార్ ను గురువారం సాయంత్రం ఆయన కార్యాలయంలో ఘనంగా వీడ్కోలు పలికారు. షిర్డీ సాయి బాబా ఆలయం కార్యదర్శి గోపాలుని హరిహర రావు, అగ్ని న్యూస్ చైర్మన్ కాళంరాజు రామకృష్ణ, రిపోర్టర్ లు నాగార్జున, అశోక్ లు, సాయికుమార్ ను దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మార్కాపురం డివిజన్ పరిధిలోని పలు మండలాల్లో ఎంపీడీవో గా, డియల్పీఓ గా సమర్ధవంతంగా పనిచేసి ప్రజల మన్ననలు పొందారు అని హరిహరరావు, సాయి కుమార్ ని అభినందించారు. గుంటూరు జిల్లా లో పంచాయతీల అభివృద్ధి కి కృషి చేయాలని ఆకాంక్షించారు.

# ఎంపీడీవో గా రాజ్ కుమార్



అగ్ని న్యూస్, త్రిపురాంతకం (సెప్టెంబర్ 26):త్రిపురాంతకం ఎంపీడీవో గా జి.రాజ్ కుమార్ ను నియమించారు.రాజ్ కుమార్ ఇప్పటి వరకు పెద్దారవీడు ఎంపీడీవో గా పనిచేశారు. విధి నిర్వహణలో నిఖార్సుగా వ్యవహరించారనే పేరు ఉంది. త్రిపురాంతకం మండలం లో ప్రభుత్వ కార్యక్రమాలు అమలు , సంక్షేమ పథకాలు అమలు విషయంలో ప్రాముఖ్యత ఇస్తానని రాజ్ కుమార్ అగ్ని న్యూస్ కి తెలిపారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## బీసీ లకు సముచిత స్థానం కల్పించిన చంద్రబాబు



అగ్ని న్యూస్, యర్రగొండపాలెం (సెప్టెంబర్ 26): ఇటీవల ప్రకటించిన రాష్ట్రస్థాయి కార్పొరేషన్ చైర్మన్ పదవులలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బీసీలకు సముచిత స్థానం కల్పించారని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ బీసీ విభాగం అధికార ప్రతినిధినలగాటి మల్లికార్జున నాయుడు అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అలాగే ఎర్రగొండ పాలెం నియోజకవర్గంలోని పాలుట్ల గిరిజన గూడెంకు రహదారి సౌకర్యము కల్పించ వలసిందిగా గురువారం సిఎం చంద్రబాబు ను కలిసి ప్రత్యేకంగా వినతి పత్రం అందజేశారు .


## కరాటేలో ఛాంపియన్ గా నిలిచిన సాయి బాలాజీ విద్యార్థి




అగ్ని న్యూస్, మార్కాపురం (సెప్టెంబర్ 26): ఇటీవల కర్నూలులో జరిగిన 6వ ఇంటర్ స్టేట్ కరాటే ఛాంపియన్ షిప్ – 2004 లో శ్రీ సాయి బాలాజీ పాఠశాలలో 4 వ తరగతి చదువుతున్న పర్వనీష్ చక్కని ప్రతిభ కనబరిచారు. కాట, కుమిటే విభాగాలలో బంగారు పతాకాన్ని సాధించాడు. పాఠశాల విద్యార్థి ఇంతటి ఘనత సాధించినందుకు గాను పాఠశాల డైరెక్టర్ ప్రకాశరావు ,ప్రిన్సిపల్ సయ్యద్ మస్తాన్ వలి, ఉపాధ్యాయులు అభినందించారు. పిల్లలు విద్యతో పాటు ఆటలలో కూడ వారికి ఉన్న ప్రతిభను చూపాలని వారి ప్రతిభ కోణం వారి తల్లితండ్రులు ప్రోత్సహించాలని పాఠశాల ప్రిన్సిపల్ కోరారు.




# వారిని పక్కన పెట్టండి బాబు గారు...!



(అగ్ని ప్రతినిధి, అమరావతి) : తెలుగుదేశం పార్టీ అధినేత, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీరుపై పార్టీ నేతలు మరోసారి అసహనం వ్యక్తం చేస్తున్నారు. విజనరీగా పేరు తెచ్చుకున్న చంద్రబాబు ఏకైక లక్ష్యం సంపద సృష్టి. మనీ జనరేషన్ చేయడం అనేది ఆయన తర్వాతే.అభివృద్ధి, సంక్షేమ పథకాలను సమాంతరంగా అమలు చేసిన చరిత్ర కూడా ఆయనకే సొంతం. అయితే ఇదే సమయంలో చంద్రబాబుపై మరో అపవాదు కూడా ఉంది. అధికారంలో ఉన్న సమయంలో కేవలం ఒకరిద్దరు అధికారుల మాటే వింటారని... పార్టీ నేతలను దూరం పెడతారనేది అతి పెద్ద ఆరోపణ. ఈ విషయాన్ని కొంతమంది నేతలు బహిరంగంగానే విమర్శించారు కూడా. 2019-2024 మధ్య కాలంలో దాదాపు పార్టీ నేతలంతా ఇబ్బందులు పడిన మాట వాస్తవం. జగన్ సర్కార్ పాలనలో టీడీపీ నేతలపై తప్పుడు కేసులు పెట్టారనేది ప్రధాన అపవాదు. అయితే ఇలాంటి వారికి తప్పకుండా న్యాయం చేస్తానని చంద్రబాబు హామీ ఇచ్చారు. అలాగే గతంలో ఉన్న చంద్రబాబుకు, ఇప్పటికి చాలా తేడా ఉందని నమ్మించే ప్రయత్నం చేశారు. పైగా పార్టీ కార్యకర్తలకు, నేతలకు ఏ సమస్య వచ్చినా అందుబాటులో ఉంటానంటూ హామీ ఇచ్చారు కూడా.అయితే ఆ హామీ అమలు జరగటం లేదనేది నేతల ప్రధాన ఆరోపణ. దేవుడు కరుణించినా.. పూజారి వరమియ్యలేదనే సామెత ప్రస్తుతం సరిగ్గా సరిపోతుందంటున్నారు. చంద్రబాబును కలిసేందుకు నిత్యం వందలాది మంది ప్రముఖులు, పార్టీ నేతలు వస్తుంటారనేది వాస్తవం. అయితే వారిలో సగం మంది పైగా నిరాశతోనే వెనుతిరుగుతున్నారు.ఇందుకు ప్రధాన కారణం..ఆయన దగ్గర ఉంటే అధికారులే అంటున్నారు. ముఖ్యమంత్రిని కలిసేందుకు అపాయింట్‌మెంట్ ఇవ్వాలంటూ పార్టీ అధికార ప్రతినిధి చేసిన ఫోన్ కూడా ఎత్తడం లేదనే మాట ఇప్పుడు అందరినీ ఆశ్చర్యానికి గురి చేస్తోంది. తాజాగా ఓ ఛానల్ డిబేట్‌లో పార్టీ అధికార ప్రతినిధి జీవీ రెడ్డి సీఎంఓలో ఓ అధికారి పేరును బహిరంగంగానే ప్రస్తావించారు. కపర్ది అనే అధికారి తమ ఫోన్లు ఎత్తడం లేదని... విరాళం ఇచ్చేందుకు వచ్చిన ఎన్ఆర్ఐ.. నిరాశతో వెనుతిరిగి వెళ్లిపోయినట్లు జీవీ రెడ్డి చెప్పారు. ఎన్నిసార్లు ఫోన్ చేసినా సరే... సమాధానం లేదని... ఇలా అయితే పార్టీకి ఇబ్బందులు తప్పవని ఆగ్రహం వ్యక్తం చేశారు.వాస్తవానికి వైసీపీ ఓటమికి ఇదే ప్రధాన కారణం. ఐదేళ్ల వైసీపీ పాలనలో మాజీ సీఎం జగన్ అపాయింట్‌మెంట్ కోసం ప్రయత్నించిన నేతలకు నిరాశే ఎదురైంది.సీఎంలోలో పెత్తనం చేసిన ప్రవీణ్ ప్రకాష్, జవహర్ రెడ్డి మాత్రమే మొత్తం వ్యవహారం చక్కబెట్టారనేది వాస్తవం. ఏ విషయం అయినా సరే... జవహర్ రెడ్డిని దాటి వెళ్లేది లేదని వైసీపీ నేతలే ఆరోపిస్తున్నారు. నేతలకు అధినేత దూరం కావడం వల్లే... కింది స్థాయి నేతల్లో తామంతా చులకన అయ్యామని... నియోజకవర్గాల్లో ఏ పని చేయలేక పోయామనేది వైసీపీ నేతల మాట. చంద్రబాబు కూడా అధికారులను పక్కన పెట్టకపోతే... సేమ్ సీన్ రిపీట్ అవుతుందంటున్నారు రాజకీయ విశ్లేషకులు.



# సీఐ మల్లికార్జున ను సత్కరించిన క్లాత్ మర్చంట్ అసోసియేషన్



అగ్ని న్యూస్,కంభం (సెప్టెంబర్ 26): కంభం సర్కిల్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున ను,కంభం క్లాత్ మర్చంట్ అసోసియేషన్ సభ్యులు గురువారం మర్యాద పూర్వకంగా కలిసి సత్కరించారు. ఈ సందర్భంగా క్లాత్ మర్చంట్ అసోసియేషన్ సభ్యులు,సీఐ మల్లికార్జున కు శుభాకాంక్షలు తెలిపి, శాలువాతో సత్కరించారు. అనంతరం సీఐ మల్లికార్జున అసోసియేషన్‌సభ్యులతో వ్యాపార పరిస్థితుల గురించి అడిగి తెలుసుకున్నారు. సీఐ ని కలిసిన వారిలో ది క్లాత్ అండ్ రెడీమేడ్ మర్చంట్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఏల్చూరి సుబ్రహ్మణ్యం , సెక్రటరీ షేక్షావలి, ట్రెజరర్ పబ్బతి శ్రీనివాసులు, గౌరవ అధ్యక్షులు బొగ్గరపు రమణ, బైసాని రంగనాయకులు, సురేంద్ర ,పదుచూరి రవి ఐత కృష్ణ ,కిషోర్, ఐతశ్రీనివాసులు తదితర సభ్యులున్నారు.

## ఉన్నతాధికారుల ను కలిసిన మాజీ ఎయంసీ చైర్మన్ షంషీర్







అగ్ని న్యూస్,మార్కాపురం( సెప్టెంబర్ 26)బీ సబ్ కలెక్టర్ త్రివినాగ్ ,డిఎస్పి నాగరాజు,సీఐ సుబ్బారావు లను ఏ1 గ్లోబల్ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్, మాజీ ఎయంసీ చైర్మన్ డాక్టర్ యమ్.షంషీర్ అలీ భేగ్ గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు. మార్కాపురం నియోజకవర్గ అభివృద్ధి తదితర వాటి గురించి సబ్ కలెక్టర్, డిఎస్పి, సీఐ లతో చర్చించినట్లు వారు తెలిపారు.




Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)